## సేవా సంకల్ప ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన

# మెగా వైద్య శిబిరంలో 170 మందికి చికిత్సలు

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**




సంతనూతలపాడులో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన మెగా వైద్య శిబిరంలో 170 మంది రోగులకు వివిధ పరీక్షలు, చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ సంపత్, చైర్మన్ శనగల వెంకటరమణ ,సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి పర్యవేక్షణలో ఫౌండర్ తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ స్వర హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు హెచ్‌సీజీ ఎమ్మెన్నార్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని సంతనూతలపాడు సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షించారు. ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల 2వ ఆదివారం నాడు ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ఇది 5వ మెగా వైద్య శిబిరం. ముఖ్యంగా సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాలకు ఎంతో చేయూతనందిస్తున్నారు. అంతే కాకుండా సంవత్సరాలు పాటు పేద వర్గాలకు ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన వేడుకలను నిర్వహించారు. పేద విద్యార్థులకు విద్య నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ట్రస్టు ఆధ్వర్యంలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో అందిస్తున్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ పల్లవ్, డాక్టర్ చైతన్య ప్రియ, డాక్టర్ సుకుమార్, డాక్టర్ ఆర్‌వి రఘునందన్ రోగులకు ఈ సందర్భంగా చికిత్సలు అందించారు. బీపీ, షుగర్, గుండె తదితర వాటికి ఉచితంగా టెస్టులు చేశారు. ముఖ్యంగా సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులకు బీపీ, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి ఒక నెలకు సరిపడ మందులను ఉచితంగా అందిస్తున్నారు. సంతనూతలపాడులో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకటరమణ, ట్రస్టువైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు ఎస్.మల్లారెడ్డి, కొప్పోలు శ్రీనివాసావు, ఆర్.జార్జి, జి.శివశంకర్, స్థానిక యూత్ నేత దుంపా వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌సీ జి.ఎమ్మెన్నార్ క్యాన్సర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మెహర్ కుమార్, హాస్పిటల్స్ పీఆర్‌ఓలు రజనీకాంత్, వెంకట్రావు, సతీష్ కుమార్, ఆయా హాస్పిటల్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - ఐద్వా నేత మాలతి



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడం కోసం ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐద్వా సంతనూతలపాడు మండల కార్యదర్శి ఎన్.మాలతి కోరారు. సంతనూతలపాడు శాంతినగర్‌లో సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి మాట్లాడుతూ ఉపాధి హామీ పాత చట్టాన్ని పునరుద్ధరించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకి రూ.600లు వేతనం ఇవ్వాలని ఆమె కోరారు. కార్మిక వర్గం పోరాడి అనేక త్యాగాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు ఉన్న హక్కులను కాల రాస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్‌లు బడా వ్యాపార వేత్తలకు లాభాలు, అధికారాలు కట్టబెట్టడం జరుగుతున్నట్లు మాలతి ఆరోపించారు. ఈ లేబర్ కోడ్‌లను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వ్యతిరేకిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు టి.మౌనిక, శోభారాణి, శాంతి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు

**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**





మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ జన్మదిన వేడుకలు టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బర్త్‌డే కేక్‌ను అభిమానులు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని ఎమ్మెల్యేకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహా నాయకుని యొక్క జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో నియోజకవర్గంలో తిరుగులేని నేతగా ప్రజలందరి హృదయాల్లో చిరుస్థాయిగా ఉంటారని అన్నారు. ఆయన సేవలు పేద ప్రజలకు నిరంతరం కొనసాగాలని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టి, ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకున్నారు. తదుపరి కస్తూర్బా విద్యాలయంలో 10 కుర్చీలు, మౌత్ స్పీకర్, కుట్టు మిషన్ పంపిణీ చేశారు. అనంతరం వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ముందుగా మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రజనీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు పల్లాల నారపరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గంటా శ్రీనివాసరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు కోటపాటి రమేష్‌రెడ్డి, మండల యూనిట్ ఇన్‌చార్జి దేవిరెడ్డి రాజారామిరెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ మండల రైతు అధ్యక్షుడు కందుల వెంకట సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురాహరి నరసయ్య, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ బలసాని కోటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు అనుమాటి సుబ్బలక్ష్మి, మండల తెలుగు యువతప్రధాన కార్యదర్శి గంట రవీంద్రరెడ్డి, టీడీపీ నాయకులు గాయం తిరుపతిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తి తిరుపాలు, మాజీ మండల ఉపాధ్యక్షులు శ్యావలి వెంకటేశ్వర్లు, కూరాకు ఫైనాన్షియల్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ కూరాకు వెంకట్, కనిగిరి ఏఎంసీ డైరక్టర్లు గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ, నందిత నివేదిత రియల్ ఎస్టేట్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాషపోగు ఎర్రయ్య, టీడీపీ నాయకులు పెంచికల రామకృష్ణ, పీఏసీఎస్ డైరక్టర్స్ కూరకు బాల నారాయణ, వేశపోగు రాజేష్, కూటా గుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు ముక్కు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు నందనవనం పెన్నా గురవయ్య,మిట్టపాలెం పంచయతీ అధ్యక్షులు కాసు వెంకట రమణారెడ్డి, పెద్దగొల్లపల్లి యూనిట్ ఇన్‌చార్జి పగడాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దుగ్గెంపూడి అంకిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎన్‌వి గంగాధర్, టీడీపీ సీనియర్ నాయకులు బుర్రి గురవయ్య, లింగంగుంట్లటీడీపీ నాయకులు బుసికోటిరెడ్డి,వేములపాడు గ్రామపార్టీఅధ్యక్షుడు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు హాజీపురం గాయం సుబ్బారెడ్డి, వేములపాడు సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జిలాని, ఉమ్మనపల్లి పంచాయతీ మంచాటి శ్రీనివాస్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు ఆకుపాటి వెంకటరావు, పెద్ద గొల్లపల్లి టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గాయం రామిరెడ్డి, దాసలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గట్ల కృష్ణారెడ్డి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మహమ్మదాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు గంగరాజు, హనుమంతునిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీర నారాయణరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గట్ల శ్రీనివాస్‌రెడ్డి, దాసలపల్లి టీడీపీ నాయకులు కుందూరు శ్రీరామ్‌రెడ్డి, వేములపాడు టీడీపీ నాయకులు గాయం కాశిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు సూరపురెడ్డి గోపాల్‌రెడ్డి, రేషన్ డీలర్ మహమ్మదాపురం కొండపరెడ్డి నాగిరెడ్డి, బూత్ ఇన్‌చార్జి మారెళ్ళ మల్లిఖార్జున, టీడీపీ నాయకులు సానికొమ్ము రాజశేఖర్‌రెడ్డి, నందనవనం గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి నారాయణ, లింగంగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బూచి రామకోటిరెడ్డి, రేషన్ డీలర్ దాసళ్ళపల్లి రావిచిన్నపరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మార్కాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



మార్కాపురం కలెక్టరేట్‌లో సోమవారం (ఫిబ్రవరి 9) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మార్కాపురం జిల్లాలో అపుస్మా తొలి కార్యవర్గం ఎన్నిక

**మార్కాపురం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ (అపుస్మా) - మార్కాపురం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం మార్కాపురంలోని కమల స్కూల్ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ విషయాన్ని అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు కె తులసి విష్ణు ప్రసాద్, జోనల్ అధ్యక్షులు ఎవి సుబ్బారావు తెలిపారు. మార్కాపురం జిల్లా తొలి అపుస్మా అధ్యక్షుడిగా జి మల్లికార్జున రెడ్డి (జియంఆర్ హై స్కూల్ మార్కాపురం), ప్రధాన కార్యదర్శిగా పి సుధీర్ కుమార్ రెడ్డి (స్పందన హై స్కూల్ - రాచర్ల), కోశాధికారిగా ఎ వెంకటేశ్వర రెడ్డి (వాణి రామా హై స్కూల్ - మేడేపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గౌరవాధ్యక్షులుగా జి రత్నం బాబు (వాసవి విద్యాసంస్థలు-కంభం), ఉపాధ్యక్షుడిగా యస్ పిచ్చిరెడ్డి (మాంటిస్సోరి హై స్కూల్ - కనిగిరి), సంయుక్త కార్యదర్శిగా కె రంగయ్య (వాసవి హై స్కూల్ - మార్కాపురం) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పి మణిచైతన్య (స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ - గిద్దలూరు), ఆర్ గుంటయ్య (స్టార్ పబ్లిక్ స్కూల్ -మొగల్లూరు), యం సాలిగ్రామ్ (ఉదయ్ పబ్లిక్ స్కూల్ - వై. పాలెం) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అపుస్మా అధ్యక్షులు కె మాధవరావు, గౌరవాధ్యక్షులు బి హనుమంతరావుతో పాటు గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల నుంచి 60మందికి పైగా ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచే పార్టీ బలోపేతానికి అన్నా అడుగులు

## - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ కమిటీలకు శ్రీకారం



**మార్కాపురం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పటికీ ప్రజా క్షేత్రంలో నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ బలోపేతానికి మరో కీలక అడుగు వేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే, గ్రామస్థాయి నుంచే పార్టీని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ఆయన కార్యాచరణ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మార్కాపురం పట్టణంలోని 22,23,24,25,28 వార్డులలో ఆయన పర్యటించారు. పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించిన అన్నా రాంబాబు గ్రామస్థాయి నుంచే పార్టీని బలంగా నిలబెట్టేందుకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, ప్రజలతో నిత్యం అనుబంధం పెంచుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా సంబంధిత 22, 23, 24, 25, 28 వార్డులకు చెందిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు. భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని,పార్టీని గ్రామస్థాయినుంచే మరింతపటిష్టంగానిర్మించాలని కార్యకర్తలకుఆయన పిలుపునిచ్చారు.

# మార్కాపురం జిల్లా అపుస్మా తొలి ప్రధాన కార్యదర్శిగా

## పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**రాచర్ల, ఫిబ్రవరి 8 ,ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా కేంద్రం నందు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ (అపుస్మా) నూతన జిల్లా కమిటీ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా రాచర్ల మండల కేంద్రంలో ఉన్న స్పందన హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు కె తులసి విష్ణు ప్రసాద్ మరియు జోనల్ అధ్యక్షులు ఎవి సుబ్బారావు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అపుస్మా సంస్థ బలోపేతానికి, సభ్యుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం మరియు మార్కాపురం నియోజకవర్గాలలోని 60మందికి పైగా కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ప్రకాశం బాలోత్సవం తృతీయ పిల్లల పండుగలో స్పందన విద్యార్థుల హవా

## - ఏకంగా 20 ప్రైజులతో చరిత్ర సృష్టించిన స్పందన విద్యార్థులు

**రాచర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**




ఒంగోలులో నిర్వహించిన ప్రకాశం బాలోత్సవం తృతీయ పిల్లల పండుగ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి ఘన విజయం సాధించారు. కేవలం అకడమిక్ విభాగానికి చెందిన 29పోటీల్లో మాత్రమే పాల్గొన్న స్పందన విద్యార్థులు, ఏకంగా 18 బహుమతులు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో జిల్లాలోనే అత్యధిక అవార్డులు సాధించిన విద్యాసంస్థగా స్పందన విద్యాసంస్థలు నిలిచాయి. సాధించిన 20అవార్డులలో 9ప్రథమ అవార్డులు, 4ద్వితీయ అవార్డులు మరియు 7తృతీయ అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ అద్భుత విజయంతో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి స్పందన విద్యార్థులు వన్నె తెచ్చారు. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, యాజమాన్య మార్గదర్శకత్వానికి ఈ ఫలితాలు నిదర్శనంగా నిలిచాయని సంస్థ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ పి సుధీర్ కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# మహాశివరాత్రి సందర్భంగా రామాపురంలో బండ పందాలు

**రాచర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 15వ తేదీన మండలంలోని రామాపురం గ్రామ శ్రీ సిద్ధి భైరవేశ్వర ఆలయ ప్రాంగణంలో ఎడ్ల బండలాగుడు పందాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు రూ.500లు ప్రవేశ రుసుము చెల్లించి పోటీల్లో పాల్గొనాలని గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడో బహుమతి రూ.20వేలు దాతల సహకారంతో అందిస్తామని తెలిపారు. అదేవిధంగా కోలన్న పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు, రెండవ బహుమతి రూ.10వేలు, ఇవ్వడం జరుగుతుందని పాల్గొనదలచిన వారు రూ.500 ప్రవేశ రుసుము చెల్లించి పేరునమోదు చేసుకోవాలన్నారు.వివరాలకు 9963970858 నంబర్‌ను సంప్రదించాలన్నారు.భక్తులనుఆహ్లాదపరిచేందుకు రాత్రి 9గంటలకు శ్రీభ్రమరాంబ నాట్యమండలివారిచే బాలనాగమ్మ పూర్తి ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సౌజన్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఉగ్ర అన్న పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కావేరి రసూల్




**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా పామూరు స్థానిక దర్గా సెంటర్లో, పలుచోట్ల శరణార్దులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన పామూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు కావేరిరసూల్.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి గౌస్ భాషా, తెలుగుదేశం పార్టీ టౌన్ మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, వైద్యశాల డైరక్టర్ మోబినా మౌలాలి, షేక్ పత్తు మస్తాన్, బూత్ ఇన్‌చార్జి షేక్ షాకీబ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో గ్రామ దేవత అల్లూరి పోలేరమ్మ



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

శ్రీ మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి స్వరూపిణిని అలంకరణలో స్థానిక తర్లుపాడు రోడ్డులో వెలసియున్న మార్కాపురం గ్రామ దేవత శ్రీ అల్లూరి పోలేరమ్మ ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు మార్కాపురం పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉగ్ర అన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అమిర్‌బాబు, ఇర్రి కోటిరెడ్డి




**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఆదేశాలతో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టిన రోజు వేడుకలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి శ్రేణులు కేక్ కట్ చేసి వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సయ్యద్ అమీర్‌బాబు మాట్లాడుతూ జననీ శంకర చారిటబుల్ ట్రస్టు కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎంతో మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్ చేయించి వారి కుటుంబంలో వెలుగు నింపి ఎన్టీఆర్ ట్రస్టు సహకారంతో బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల ప్రణాలు కాపాడిన సామాన్య వ్యక్తిగా, మరెన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలతో పాటు కనిగిరి నియోజకవర్గాన్ని సంక్షేమ పథకాలతో, అభివృద్ధిలో 175 నియోజకవర్గాలలో కనిగిరి నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిపిన గొప్ప నాయకుడిగా నిలిచారన్నారు. చెరగని చిరునవ్వు, చెదరని ఆత్మవిశ్వాసం మాట ఇస్తే తప్పనితనం పేదల గురించి ఆలోచించే మనస్తత్వం ఇవన్నీ కలబోసిన దమ్మున్న లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని శ్రేణులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, బీజేపీ సీనియర్ నాయకులు కొండిశెట్టి రమణయ్య, యూనిట్ ఇన్‌చార్జి షేక్ గౌస్ భాషా, పామూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు కావేరి రసూల్, నియోజకవర్గ తెలుగు యువత మాజీ అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు మెంట నరసింహారావు, పెండ్యాల బాల తిరుపతయ్య, వాయినేని రాఘవ, షేక్ పత్తుమస్తాన్, నొస్సం నాగేంద్ర చారి, షేక్ ఖాజా రహమతుల్లా, వైద్యశాల డైరక్టర్ మోబిన మౌలాలి, షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ చిన్న హజరత్, షేక్ షాకీబ్, షేక్ చిన్న హాజీ మాలన్, కటికం శివ, పామూరు మండలం మహిళా ప్రధాన కార్యదర్శి రజియా సయ్యద్, వగ్గంపల్లి గ్రామ పంచాయతీ మహిళ నాయకురాలు షేక్ మస్తాన్‌బి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొంజేటి సుభాషిణి, పామూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు జగదాబి రమణమ్మ, షేక్ బిబి జాన్, షేక్ రసూల్ బి, షేక్ మహబూబ్ జానీ, కార్యకర్తలు, ఉగ్ర అభిమానులు పాల్గొన్నారు.

# రామిరెడ్డికి కరణం నివాళి



**బల్లికురవ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అట్ల చిన్న వెంకటరెడ్డి తండ్రి అట్లా రామిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం వినుకొండ మండలం విఠంరాజుపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల వైకాపా ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అట్లా చిన్నవెంకటరెడ్డిని, పెద్ద వెంకటరెడ్డిని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి చౌదరిబాబు, పాతమాగులూరు సర్పంచ్ విజయ్‌బాబు తదితరులు ఉన్నారు.

# యువత కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

## - సీఐ వెంకట్రావు



**బల్లికురవ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

టీ20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాలలో యువకుల కదలికలపై కుటుంబ సభ్యులు దృష్టి సారించాలని సంతమాగులూరు సీఐ కాకుమాను వెంకట్రావు, బల్లికురవ ఎస్సై నాగరాజులు సూచించారు. క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ప్రభావంతో యువత బెట్టింగ్‌లకు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని, ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు ముగిసేంత వరకు యువకుల కదలికలపై ప్రత్యేక నిఘా అవసరమన్నారు. బెట్టింగ్‌లతో యువకులు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని, సర్కిల్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ కొనసాగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసుశాఖకు ఆ సమాచారాన్ని చేరవేయాలన్నారు. యువకులు తమ బాధ్యతను గుర్తెరిగి వ్యవహరించాలని,బెట్టింగ్ నిర్వాహకుల మాయలో పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# చలివేంద్రంను ప్రారంభించిన ఇంద్రభూపాల్‌రెడ్డి

**వెలిగండ్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా వెలిగండ్ల మండలంలోని పీర్‌వరంలో వెన్న వెంకటేశ్వరరెడ్డి సౌజన్యంతో రాబోయే వేసవి కాలం దృష్ట్యా మండల తెలుగుదేశం అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి ఆదివారం చలివేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణారెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్‌రెడ్డి, పీర్‌వరం గ్రామ పార్టీ అధ్యక్షులుగా గాజుల వెంకటేశ్వర్లు, పిరాళ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొణతం బాల సుబ్బారెడ్డి, ఇజ్రాయిల్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాళ్లపాడు చైర్మన్‌తో కలిసి జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించిన సోంపల్లి మనోహర్

**లింగసముద్రం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



గత వారం రోజులు నుండి రెండు జేసీబీలతో రాళ్ళపాడు ప్రాజెక్టుకు ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను అడవిని తలపిస్తున్న జంగిల్‌ను తొలగించినట్లు మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాళ్ళపాడు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదని, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సోంపల్లి మనోహర్ ప్రాజెక్టు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ, పనులను జరిపించడం జరిగిందని ఆదివారం ప్రాజెక్టు ఒక టూరిస్ట్ ప్లేస్ లాగా తయారైందని అన్నారు. గత ప్రభుత్వం రాళ్లపాడు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం గ్రీజు కూడా పెట్టిన పాపాన పోలేదు కానీ కూటమి ప్రభుత్వంగా చొరువ తీసుకొని ఇప్పటి వరకు రెండు కోట్లకు పైగా అభివృద్ధి పనులను చేయించామని, మళ్ళీ ఇప్పుడు ఎఫ్డీఆర్ పనులు ఒక కోటి పది లక్షల శాంక్షన్ అయిందని, ఆ పనులను కూడా త్వరలోనే మొదలు పెడతారని, ఈ విధంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభివృద్ధికి మారుపేరుగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారని వాళ్లకి నేను ఒకటే చెప్తున్నా కందుకూరు నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని, ఎమ్మెల్యే మాటల్లో కాదు చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తున్నారని అన్నారు. అయ్యన్నార్ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే అయ్యన్నార్ అనే విధంగా పాలన సాగిస్తున్నాడని సోంపల్లి మనోహర్ కొనియాడారు.

# ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా రాజ్ కుమార్ ఎంపిక

## - కనిగిరి మండలానికి గర్వకారణం

## - జిల్లా నేతల హర్షం

**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా కనిగిరి మండలానికి చెందిన పి.రాజ్ కుమార్ ఎంపిక కావడం పట్ల ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.రాజ్ కుమార్ అనేక సంవత్సరాలుగా ఏపీటీఎఫ్ నాయకుడిగా పని చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. జోన్ స్థాయిలో ఉద్య కార్యక్రమాలనుసమర్ధవంతంగా నిర్వహిస్తూ సంఘ బలోపేతానికి విశేషంగా దోహద పడుతున్నారని అన్నారు. ప్రత్యేకించి జోన్ పరిధిలోని ఆరు మండలాల్లో ఏపీటీఎఫ్ సంఘ అభివృద్ధికి రాజ్‌కుమార్ చేసిన సేవలు ప్రశంసనీయ మని వారు తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తున్న వ్యక్తికి రాష్ట్ర స్థాయి బాధ్యత రావడం సంతోషకరమని అన్నారు. ఈ నియామకం పట్ల జోన్‌లోని ఆరు మండలాల ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు రాజ్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్కాపురంలో వికాస్ ఐఐటీ క్యాంపస్ ఓరియంటేషన్

**మార్కాపురం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



మార్కాపురంలో వికాస్ ఐఐటీ క్యాంపస్, గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరియంటేషన్ సమావేశం ఘనంగా జరిగింది. మేధా చిరంజీవి నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యలో ప్రతిభ సాధన, పోటీ పరీక్షలకు సుదీర్ఘ ప్రణాళిక, క్రమశిక్షణ ప్రాముఖ్యత, కెరీర్ మార్గనిర్దేశం, ఆత్మవిశ్వాసం పెంపొందింపుపై స్పష్టమైన అవగాహన కల్పించారు. పాఠశాల స్థాయి నుంచే బలమైన పునాది వేయడం ద్వారానే భవిష్యత్‌లో ఉన్నత విజయాలు సాధ్యమని వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు నిర్వాహక బృందానికి క్యాంపస్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరక్షరాస్య మహిళలందరూ అక్షరాస్యులు కావాలి

**రాచర్ల, ఫిబ్రవరి 8 ,ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల నిరక్షరాస్య మహిళలందరూ అక్షరాస్యులు కావాలని ఎంపీడీవో ఎస్ వెంకట రామిరెడ్డి అన్నారు. నిరక్షరాస్య మహిళలందరినీ అక్షరాస్యులు చేయాలని ప్రధాన సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టగా మండలంలోని జేపీ చెరువు, ఆకవీడు గ్రామాల్లో శనివారం రాత్రి నిర్వహించిన రాత్రిబడుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పొదుపు గ్రూపులో ఉన్న చదువుకున్న మహిళలు చదువుకొని వారికి స్వచ్ఛందంగా చదువు నేర్పించి కనీసం చదవడానికి రాయడానికి అవకాశం కల్పించాలన్నారు. కొంత సమయం చదివించడం, కొంత సమయం రాపించడం, మరికొంత సమయం గణితంకాలపై అవగాహన కల్పించడం చేస్తే నిరక్షరాస్య మహిళలు అక్షరాస్యులుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి 100 గంటలు సమయం కేటాయిస్తే సత్ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర నియోజకవర్గ సూపర్వైజర్ ఎస్ రవీంద్రనాథ్ రెడ్డి, వెలుగు ఏపిఎం కె నరేష్, వెలుగు సీసీలు కృష్ణయ్య, వెంకటయ్య, కార్యదర్శులు శివరామకృష్ణ, వీరగురుడు, ఆయా గ్రామాల ప్రజలు వివోఏలు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారికి పసుపు కుంకుమలు, చీర సారే కార్యక్రమం

**త్రిపురాంతకం, ఫిబ్రవరి 8,ప్రభాతావార్త**





మార్కాపురం జిల్లాలోని మణిహారమైన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రానికి మహాశివరాత్రి మహోత్సవాలకు ముందుగా అమ్మవారికి మేళ తాళాలతో పసుపు కుంకుమలతో శివనామ స్మరణతో కోలాటములు వేసుకుంటూ ఒంగోలు, ఎర్రగొండపాలెం పట్టణాలకు చెందిన మహిళలు ఆదివారం చీర సారే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం శ్రీ భ్రమరాంబ సేవా సమితి వారు, విశ్వహిందూ పరిషత్తు జాతీయ కార్యదర్శి యక్కలి రాఘవులు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావుల ఆధ్వర్యంలో ఒంగోలు వారు సంయుక్తంగా ఆదివారం పెద్ద ఎత్తున అమ్మవారికి చీర సారె కార్యక్రమాన్ని అమ్మవారి విగ్రహాన్ని తలపై పెట్టుకుని సాంప్రదాయబద్ధంగా మేళతాళాలతో ఓం నమఃశ్శివాయ అంటూ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా దేవస్థానం కార్యనిర్మాణాధికారి అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వం, నారాయణశర్ములు మహిళలందరికీ సాదరంగా స్వాగతం పలికారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధికి కర్ణాటక రాష్ట్రం నుండి అమ్మవారి పుట్టింటి వారు ప్రతి ఏటా పసుపు కుంకుమలు భక్తిశ్రద్ధలతో తీసుకెళ్తుంటారు. ఈ క్రమంలోనే త్రిపురాంతకం క్షేత్రంలో కూడా ఈ ఏడాది ఒంగోలుకు చెందిన మహిళలు, ఎర్రగొండపాలెం శ్రీ భ్రమరాంబ సేవాసమితి మహిళలు, త్రిపురాంతకం మహిళలు కలిసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా మునుపెన్నడూ లేని విధంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని తలపై పెట్టుకుని రెండు వరుసలలో బారులు తీరి భక్తి రస కీర్తనలతో కోలాటం వేసుకుంటూ కుమారగిరి దిగుభాగమున గల స్వామివారి స్వాగత ద్వారము దగ్గర నుండి ఈ కార్యక్రమాన్ని కొండపై వెలసిన అమ్మవారి స్వామివారి వరకు పాదయాత్రతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత ప్రథమంగా ఈ కార్యక్రమాన్ని త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాలకు ముందుగా నిర్వహించడం ఎంతో చెప్పుకోదగిన విశేషం. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ శర్ములు ఆనందోత్సాహాలతో వారి అభిప్రాయాన్ని వెల్లడించారు. కొండపైన జరిగిన కార్యక్రమానంతరం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి క్షేత్రంలో కూడా ఇదేవిధంగా చీర సారె కార్యక్రమాన్ని కనుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి ప్రసాద్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## ప్రతి సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు

**గిద్దలూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

గిద్దలూరు నుండి మార్కాపురం కలక్టరేట్ పిజిఆర్ఎస్‌కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటలకు గిద్దలూరు బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు గిద్దలూరు డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటలకు గిద్దలూరు బస్టాండ్ నుండి బస్సు బయలు దేరుతుందని, మార్కాపురం కలెక్టరేట్ నుండి మధ్యాహ్నం 2:00గంటలకు గిద్దలూరుకు వచ్చే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రకాశం బాలోత్సవంలో విశ్వభారతి విద్యార్థుల ఘన విజయం

**- విభిన్న పోటీల్లో ప్రతిభ చాటి అనేక బహుమతులు సాధించిన విద్యార్థులు**

**గిద్దలూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



ఒంగోలులో నిర్వహించిన ప్రకాశం బాలోత్సవం - తృతీయ పిల్లల పండుగ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల విద్యార్థులు తమ అద్భుత ప్రతిభతో ఘన విజయాన్ని సాధించి విజేతలుగా నిలిచారు. విభిన్న విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అనేక బహుమతులను కైవసం చేసుకుని సంస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేశారు. కథ రచన విభాగంలో ఎస్కే సాథియా, చిత్రలేఖనంలో ఎం వేదప్రియ, తెలుగు డిబేట్‌లో యు దివ్య, ఏకపాత్రాభినయంలో యు దివ్య, క్లాసికల్ డాన్స్‌లో డి జ్ఞానత, ఉర్దూ ఎస్సే రైటింగ్ పోటీలో ఎస్కే ఆసియా, వ్యవసాయ నూతన ఆవిష్కరణల విభాగంలో ఎస్కే నాయబ్ రసూల్, తెలుగు రైమ్స్‌లో రిషిత, సైన్స్ ప్రాజెక్ట్ విభాగంలో నిహాల్ ప్రథమ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోపవరం రంగస్వామి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఇటువంటి సాంస్కృతిక, విజ్ఞాన కార్యక్రమాలలో విద్యార్థులను నిరంతరం తర్ఫీదు చేస్తూ అన్ని కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యాన్ని కల్పించే విషయంలో విశ్వభారతి విద్యాసంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ విజయానికి విద్యార్థుల ప్రతిభతో పాటు ఉపాధ్యాయుల అంకితభావం, కృషి ప్రధాన కారణమని పేర్కొంటూ, విజేతలైన విద్యార్థులను, మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ బండారు ఆదిలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు.

## గిద్దలూరులో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన

**- 500 మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు**

**గిద్దలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని షాది ఖానాలో ఆదివారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఈగల్ (ఐ) చైర్మన్ డాక్టర్ రఫీ ఆధ్వర్యంలో నంద్యాల విష్ణ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి గిద్దలూరు పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారని, దాదాపు 500 మందికి పైగా ప్రజలు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులచే బీపీ, షుగర్, ఈసీజీ, ఎముకల సాంద్రత (బోన్ డెన్సిటీ), పీఎఫ్‌టీ, కంటి పరీక్షలు సమగ్రంగా నిర్వహించడం జరిగిందని, వ్యాధులు గుర్తించిన వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని స్థానికులు నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా డాక్టరు రఫీ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వికాస్ ఆర్థోపెడిక్, కృష్ణ శాంతి ఎంఎస్ ఆప్తోల్, వెంకట మనోహర్, పల్మోనోలజిస్ట్, ఖదీర్ భాషా, అక్బర్ వలి పాల్గొని శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు విశేషంగా సహకరించారని తెలిపారు.

# నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

**తాళ్లూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**





నేరాల నియంత్రణకే పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు దర్శి డీఎస్పీ, లక్ష్మి నారాయణ, సీఐ వై. రామారావు లు తెలిపారు. తూర్పు గంగవరం లోని పామల కాలనీ ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాలు మేరకుఆదివారం తెల్లవారు జామున డీఎస్పీ, సీఐ సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి గృహాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చట్టవ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ గృహాల్లో తనిఖీలను ప్రోత్సహించాలన్నారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 44 బైక్ లు, రెండు ఆటోల ను సీజ్ చేశారు. సంబంధిత పత్రాలు చూపిన వారికి వాహనాలు ఇస్తామన్నారు లేనిచో కేసు నమోదు చేస్తామని తెలిపారు. కాలనీల్లోని ఇళ్లలో కొత్త వ్యక్తులు ఎవరైన ఉన్నారా,గంజాయి, మత్తు పదార్థాలు, మారనాయుధాలు వంటివి ఏమైనా ఉన్నాయా అని సోదాలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు, శిక్షలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ నిర్మూలనకు, గంజాయిని పారదులుదాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. డీఎస్పీ, సీఐ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు వినియోగం వల్ల జీవితం, కుటుంబాలు నష్టపోతుందని వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, ఉపాధి వంటి సానుకూల మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి విక్రయం, వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో తాళ్లూరు, కురిచేడు, దొనకొండ ఎస్ ఐ లు ఎస్. మల్లికార్జున రావు, శివ, త్యాగరాజు, ఏ ఎస్ ఐ లు, కానిస్టేబులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో మంచి ఫలితాలు



**కందుకూరు ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని మానవ సంక్షేమము మరియు భద్రతా అధికారి వి.శరత్‌బాబు కోరారు. ఇందుకోసం పాఠ్యాంశాలపై ప్రణాళికబద్ధంగా అధ్యయనం చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలనెదుర్కోవడంలో చేపట్టాల్సిన మెళుకవలను విద్యార్థులు సూచించారు.పరీక్షలలో శారీరక మానసిక ఒత్తిడికి గురికావొద్దన్నారు.పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదని, మీరు చదివిన పాఠ్యాంశాలను పునచ్చరణ చేసుకొని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై, మంచి ర్యాంకులను పొందాలని ఆయన సూచించారు.

## టీఆర్ఆర్ కాలేజిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**కందుకూరు ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యాభ్యాసం తమను జీవితంలో ఉన్నతస్థాయిలోకి తీసికెళ్లిందని పలువురు పూర్వవిద్యార్థులు అన్నారు. ఆదివారం కళాశాల ఆవరణలో సుమారు 40ఏళ్లుగా ఈ కళాశాలలో చదివిన పలువురు విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఎం.రవికుమార్ అధ్యక్షత వహించారు.వివిధ రంగాలలో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేసి పదవీ విరమణ చేసినవారు,ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్న వారు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కళాశాల 1966లో తిక్కవరపు రామిరెడ్డి ఆర్థిక విరాళంతో 1966లో స్థాపించినట్లు పలువురు వక్తలు తెలిపారు.50ఎకరాల సువిశాల విస్తీర్ణంలో స్థాపించిన కళాశాలలో పనిచేసిన అనేక మంది అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ చేసిన గొప్పతనాన్ని వివరించారు.కళాశాలలో దశాబ్దాకాలం కిందట ఈ కళాశాలలో సీటువస్తే ఐఏఎస్‌కి సీటు సాధించినట్లేనని గత స్మృతులు గుర్తుచేసుకున్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులంతా అనేక మంది వివిధరంగాలలో అత్యున్నతస్థాయిల్లో ఉన్నారని వివరించారు. కాలేజికి పూర్వవైభవం తీసుకరావడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ కళాశాల షష్టి వసంతాలు వేడుకలను ఆగస్టు నెలలో ఘనంగా నిర్వహించడానికి పూర్వ విద్యార్థులు సహరించాలని కోరారు.గత కొన్నేళ్లుగా కళాశాల సాధించిన గొప్ప విజయాలను ప్రిన్సిపాల్ వివరించారు.పలువురు వక్తలు పలు పద్యగేయాలతో సమావేశాన్ని ఆనందపరిచారు. బీటీఏ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్‌రవికుమార్‌నుసన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీమున్సిపల్‌చైర్మన్ దివి లింగయ్య నాయుడు ప్రముఖ కళాకారుడు ఎస్బీఐ రిటైర్డ్ అధికారి దండోరా ఏసుదాసుతోపాటు పలువురు పాల్గొన్నారు.

### ఏకగ్రీవంగా పూర్వవిద్యార్థుల సంఘం :

సమావేశానంతరం పూర్వవిద్యార్థుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. గౌరవా ధ్యక్షులుగా దివి లింగయ్యనాయుడు, గౌరవ సలహాదారుగా ప్రొఫెసర్ పాలూరు మాలకొండయ్య అధ్యక్షునిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఐ.నాగరాజారావు, కార్యదర్శిగా రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పాలేటి కోటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఉపాధ్యక్షులుగా కంచర్ల సుబ్బారావు,సహాయ కార్యదర్శిగా కె.మోహనరావు, కోశాధికారిగా లాయరు హరికోటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులుగా మాల్యాద్రి,గోవిందయ్య, విజయకుమార్, ఆసిపుద్దీన్,రమేష్,మాదాల మాల్యాద్రి,పాలూరు విజయలక్ష్మి,ద్రోణాదుల అనురాధ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఎన్నికల అధికారిగా దండోరా దాస్ వ్యవహారించారు.

## అమరావతి హాస్పిటల్‌లో ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు

**- డాక్టర్లు, మిత్ర బృంధం సమక్షంలో కేక్ కటింగ్**

**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ జన్మదినాన్ని అమరావతి హాస్పిటల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో కేక్ కట్ చేసి ఉగ్ర నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తారక్ నాథ్, ఉండేల పిచ్చిరెడ్డి, ముక్కు నరసారెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారావు, నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొని ఉగ్ర నరసింహారెడ్డికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ప్రజా సేవలో మరింత విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. అలాగే అమరావతి హాస్పిటల్‌కు చెందిన మిత్ర బృందం సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాతావరణం ఆత్మీయంగా, ఉత్సాహంగా మారింది.

## పెద్ద అలవలపాడులో వైభవంగా ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



పీసీపల్లి మండలం పెద్ద అలవలపాడు గ్రామంలో ఆదివారం ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, దీర్ఘాయుష్షుతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి నాగరాజు, నాగోతి శ్రీను, పువ్వడి మల్లిఖార్జున, కొల్లా శ్రీరాములు, బొజ్జ కొండయ్య, కొల్లా వెంకట్రావు, బోయపాటి మాల్యాద్రి, చెన్నుపాటి బ్రహ్మయ్య, డీసీ చౌదరి, రావి నవీన్, తదితరులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పెద్ద అలవలపాడు గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది.

## ఎమ్మెల్యే ఉగ్ర పుట్టిన రోజు సందర్భంగా పెద్దమ్మ గుడిలో పూజలు

**సీఎస్‌పురం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని శ్రీశ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి దేవస్థానంలో వార్డు మెంబర్ తెలుగు యువత నాయకులు మన్నెపల్లె కార్తీక్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మన్నేపల్లి కార్తీక్ నాయుడు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగ్ర నరసింహారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లి దేవస్థానంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయిన మహేంద్ర, కొండిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి సుబ్బు, గువ్వల ధనుంజయ, ఎస్పీ నాయుడు, బత్తుల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**- ఫిబ్రవరి 14, 15న రెండు రోజుల పండుగ**

**సింగరాయకొండ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**





ఈ నెల 14, 15 తేదీల్లో సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్ ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో అద్భుతంగా నిర్వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.ఫెస్టివల్ సందర్భంగా రూపొందించిన ప్రచార ఏవీని ఆదివారం విడుదల చేశారు. అనంతరం మంత్రి స్వామి,జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా.నూకసాని బాలాజీతో కలిసి బీచ్‌లో పారిశుధ్య పనుల్లో పాల్గొన్నారు.మంత్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రం లోని 100 ప్రముఖ పర్యాటక బీచ్‌లలో ఒకటిగా పాకల బీచ్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. విశాఖ బీచ్ తరహాలో పర్మిట్‌వాల్, సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాకలబీచ్‌ను రాష్ట్ర స్థాయి ప్రోమోగా వినియోగించుకున్నట్లు తెలిపారు. ఫెస్టివల్‌లో హెలికాప్టర్, బోట్, పారా రైడింగ్‌లతో పాటు బీచ్ వాలీబాల్,కబడ్డీ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బే వాచ్ టవర్ ఏర్పాటు వల్ల ఈ ఏడాది ఒక్క ప్రమాద మరణం కూడా సంభవించలేదని, పాకల బీచ్‌ను అత్యంత సురక్షిత బీచ్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ 'స్వచ్ఛ పాకల' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో బీచ్ శుభ్రత చేపట్టినట్లు తెలిపారు.ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా.నూకసాని బాలాజీ పాకల బీచ్ భవిష్యత్తులో రాష్ట్ర టాప్-10 బీచ్‌లలో ఒకటిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం పాకల బీచ్ ఫెస్టివల్ ప్రచార వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలకులు కాదు సేవకులు

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**- కనుల పండుగగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం**

**- ధర్మకర్తలి మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం**

**సింగరాయకొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**





దేవుడు కి పాలకులు ఎవరూ ఉండరని, అందరూ స్వామివారి సేవకులేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని పాత సింగరాయకొండలో ఉన్న దక్షిణ సింహాచలం గా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం కనుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య), ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అతిథులకు ఆలయసంప్రదాయం ప్రకారం అర్చకస్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవస్థానం చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి మహిమను ఆలయ చరిత్ర చెబుతుందని పేర్కొన్నారు. ఆలయ పవిత్రతను కాపాడటం అర్చకులు, కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి ముఖ్య బాధ్యత అని స్పష్టం చేశారు. దర్శనాలు, కైంకర్యాలు, ఉత్సవాల్లో ఎక్కడా అపచారాలు, లోపాలు చోటు చేసుకోకుండా ఆగమశాస్త్రానికి లోబడి నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు.భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆలయ అభివృద్ధి మరియు సౌకర్యాల కల్పనలో భక్తులు, దాతల సహకారం తీసుకోవాలని తెలియజేశారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ ఘటన భక్తుల విశ్వాసాలను దెబ్బతీసిందని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గతంలో చోటుచేసుకున్న లోపాలను సరిదిద్దుకుంటూ, దేవాలయ ప్రతిష్టకు భంగం కలగకుండా ధర్మకర్తల మండలి నిరంతరం పర్యవేక్షణ చేయాలని హితవు పలికారు.రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయాలు పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దేవాలయాల రక్షణలో అపచారాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కృష్ణవేణి,అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహచార్యులు,ఏపీజీబీ డైరెక్టర్ వేల్పుల సింగయ్య,అడక స్వాములు, షేక్ సంధాని భాష,గంజి ప్రసాద్ యాదవ్,నరాల సుధాకర్,అగ్రిపోయిన రాంబాబు, చీమకుర్తి కృష్ణ చైతన్య, పాలక మండలి సభ్యులు,ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం**

**సింగరాయకొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



ఒ.వి. రోడ్డులో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రత్యేకంగా ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నట్లు సీనియర్ జర్నలిస్ట్ డా. పెట్లూరి వేంకటేశ్వర రావు ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం అందజేశారు.ఆదివారం పాత సింగరాయకొండలోని శ్రీ శ్రీ శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ క్షేత్రం, శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందుకూరు-సింగరాయకొండ- కావలి వైపు రాకపోకలు ప్రమాదకరంగా మారాయని, ట్రాఫిక్ ఐలాండ్‌తో పాటు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అలాగే రైల్వే బ్రిడ్జి కింద పాత సింగరాయకొండ, సోమరాజుపల్లి, ఊళ్ల పాలెం వైపు వెళ్లే మార్గంలో కూడా ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.

# తాళం వేసిన ఇల్లే టార్గెట్

**- సింగరాయకొండలో వరుస దొంగతనాలు**

**సింగరాయకొండ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



సింగరాయకొండ పట్టణంలో వరుస దొంగతనాలతో దొంగలు హల్ చల్ చేస్తున్నారు.ఇటీవల ట్రంక్ రోడ్డులో రెండు చోట్ల దొంగతనాలు జరగగా, అవి మరవకముందే ఆదివారం శ్రీరామ్‌నగర్‌లో మరో ఘటన చోటుచేసుకుంది.మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్‌లోని ఓ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో దుండగులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి రూ.1.50 లక్షల నగదు, రెండు సవర్ల బంగారం, అరకేజీ వెండిని దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.బాధితుడి శివ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.క్లూజ్ టీమ్ ఆధ్వర్యంలో వేలిముద్రలు సేకరిస్తున్నారు.దుండగుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.పట్టణంలో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్లే వరుస దొంగతనాలు జరుగుతున్నాయనిస్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే భద్రతా చర్యలు పెంచాలని వారు కోరుతున్నారు.

### కోలలపూడి రామాలయంలో ప్రారంభమైన అఖండ హరే రామ నామ సప్త సప్తాహములు

**మార్టూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**





మార్టూరు మండల పరిధిలోని కోలలపూడి గ్రామ రామాలయం నందు ఆదివారం అఖండ హరే రామ నామ సప్త సప్తాహములు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఉదయాన్నే భక్తులు శ్రీరాముని ఫొటోతో గ్రామంలో సంకీర్తనలు చేశారు. కులాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు. ఉదయం 8.45 నిమిషాలకు హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తనాన్ని మహిళ భక్త బృంద సభ్యులు ఆలపించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మార్చి 28 వరకు ఈ సంకీర్తనలు నామ నామములు జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కోలలపూడి గ్రామపెద్దలు, ప్రజలు, మహిళా భక్త బృందాలు పాల్గొన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీగా తరలి వెళ్తున్న భక్తులు

### - పెద్దదోర్నాల్లో క్యూ కట్టిన వాహనాలు





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భూలోకైలాసం శ్రీశైలానికి భక్తులు భారీగా తరలి వెళ్తున్నారు. దేశం నలుమూలల నుండి వచ్చిన శివ భక్తులతో శ్రీశైలం మార్గాలు కిటకిటలాడుతున్నాయి. శ్రీశైలానికి దేశం నలుమూలల నుండి వచ్చే వాహనాలతో దోర్నాల నిండి పోయింది. దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లే రహదారి భక్తులతో నిండిన కార్లు, బస్సులు, పొడవైన క్యూలుగా నిలిచిపోయాయి. శివనామ స్మరణతో భక్తులు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహాశివరాత్రి సంబరాలు ఆదివారం నుండి ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శివ దర్శనంతో జీవితం పునీతమవుతుందనే విశ్వాసంతో భక్తులు శ్రమను లెక్కచేయకుండా శ్రీశైలానికి చేరుకుంటున్నారు. తదానుగుణంగా పోలీసులు భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు.

### గ్రూపు-2లో సత్తా చాటిన రమ్యశ్రీ, సాయి సూర్యలకు అభినందనలు తెలిపిన కాపు యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఒంగోలులో ఇంటిలిజెన్స్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శిరసాల వెంకటేశ్వర్లు కుమార్తె రమ్యశ్రీ, కుమారుడు సాయి సూర్య గ్రూపు–2 పరీక్షలలో సత్తా చాటారు. ఇటీవల విడుదలైన గ్రూపు–2 పరీక్షల ఫలితాలలో శిరసాల రమ్యశ్రీ డిప్యూటీ తహసీల్దార్‌గా, నిరసాల సాయి సూర్య ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన సందర్భంగా జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ వారిని శ్రీ వల్లూరమ్మ దేవస్థానం నందు ఏర్పాటు చేసిన మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలుపుతూ చిత్రపటాన్ని అందజేశారు.

### తుపాకుల ఆంజనేయులురెడ్డిని పరామర్శించిన దద్దాల, గంగసాని



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

పామూరు పట్టణ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు తుపాకుల ఆంజనేయులురెడ్డి ఇటీవల గుండెకు స్టట్ వేపించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, గంగసాని హుస్సేన్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆంజనేయులురెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సంబంధించిన వివరాలు ఆరా తీసి, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, షేక్ చాంద్ భాషా, అంబటి కొండారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, షేక్ బారా షరీఫ్, మిరియం పరమేశ్వరరావు చౌదరి, షేక్ గయాజ్, జొన్నలగడ్డ గోవిందయ్య, పోతుల రమేష్, యాట రాఘవేంద్ర, భద్ర స్వామి రంగారెడ్డి, పబ్బుతి సూరి, గాజులపల్లి శ్రీనివాసులరెడ్డి, ఎలిక అచ్చయ్య, తాతపూడి రాము, షేక్ కాలేశా, షేక్ టైలర్ రసూల్, సూరిపోగు మాల్యాద్రి, షేక్ ఆరీఫ్, ఇర్రి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఉగ్ర పుట్టిన రోజు సందర్భంగా వల్లూరమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాపు యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కనిగిరిఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో కాపు యువ నాయకులు మార్కాపురం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగ్ర నరసింహారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, వల్లూరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

## ఉగ్రన్న పుట్టిన రోజు సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్‌లో

### అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక చిల్డ్రన్స్ హోమ్ నందు అనాథ పిల్లలకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఉగ్రన్న పని చేస్తున్నారని నియోజకవర్గానికి బయోగ్యాస్ ప్లాంటు, ఎంఎస్ఎంఈ పార్కు రావడంలో ఆయన కృషి మరువలేనిదని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు వేపిస్తున్నారని, నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికైన రైల్వే ప్రాజెక్టు కు ఉన్న అడ్డంకులు తొలగించి శరవేగంగా నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ కనిగిరి వరకు పూర్తి చేయడంలో ఉగ్రన్న కృషి దాగిఉందని కొనియాడారు. భవిష్యత్తులో ఉగ్రన్న పశ్చిమ ప్రకాశం నుంచి మంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో లింగం వెంకట మధుసూదన్‌రావు, కంటా కోటయ్య, గుత్తి మహేష్, జాజం మధు, వేముల జయరాములు, బండి రమేష్, బత్తుల సుబ్బారావు, దాసరి రమణయ్య, బొమ్మినేని రవి, పెద్దిశెట్టి గణేష్, పత్తి వెంకటేశ్వర్లు, దుర్గం శ్రీకాంత్, వేముల రమేష్, కేశవ రాయి విష్ణు వర్ధన్, ఒంగోలు బాబు, పావులూరి సూరి, తియ్యపిండి కార్తీక్, గోసుల సురేంద్ర, కంపా పెంచలయ్య, గంజిగుంట్ల సుధాకర్, గంజిగుంట్ల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్ రఫీ ఆధ్వర్యంలో ఉగ్ర జన్మదిన వేడుకలు



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

బెంగుళూరు మహానగరం నందు ఆర్‌ఆర్ రఫీ పీజీ నందు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆర్‌ఆర్ రఫీ మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగిందన్నారు. రహదారులు మౌలిక వసతులు సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న భాష, మున్న శ్రీనివాసులురెడ్డి, షేక్ దూబగుంట్ల చిన్న, షేక్ నాగూర్ వలి, షేక్ యూనిస్, సయ్యద్‌మహమ్మద్, శివన్నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఉగ్ర పుట్టిన రోజును ఘనంగా నిర్వహించిన కోడిగుంపల నాయబ్ రసూల్



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కోడిగుంపల నాయబ్ రసూల్, పామూరు పంచాయతీ ఉప సర్పంచ్ యాదాల సాయి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పామూరు పంచాయతీ కార్యాలయం నందు ఆదివారం కోడిగుంపల నాయబ్ రసూల్ సహకారంతో దద్దాల వెంకట సాయి కిరణ్ చేతుల మీదుగా బిర్యాని బాక్సులను స్థానిక పంచాయతీ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి దేవుని అనుగ్రహంతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించామని తెలిపారు.

# అట్లా రామిరెడ్డి దశదిన కార్యక్రమం

### -హాజరైన చీఫ్ విప్ జి వి ఆంజనేయులు



**సంతమాగులూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండల కేంద్ర మైన సంతమాగులూరు గ్రామానికి చెందిన రాష్ట్ర టిడిపి నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి తండ్రి అట్లా రామిరెడ్డి దశ దిన ఖర్మ పల్నాడు జిల్లా వినుకొండ మండలం విఠం రాజు పల్లె గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. రామిరెడ్డి దశదినకర్మకు ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జివి ఆంజనేయులు, జనసేన రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, అద్దంకి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చీరాల నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కరణం వెంకటేష్ బాబు, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కపిలవాయి విజయ్ కుమార్, ఇంకా ముఖ్య నాయకులు కార్యక్రమానికి హాజరై రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తండ్రిగానే కాక ఆయన గొప్ప కళాకారులని రాజకీయ నాయకులని కొనియాడారు. రామిరెడ్డి సంతమాగులూరు గ్రామానికి చేసిన సేవలను నాయకులు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆయన కళా రంగంలో పౌరాణిక నాటకాలు వేసి ప్రజల మన్ననలను పొందారు. రామిరెడ్డి కుమారులైన రాష్ట్ర నాయకులు అట్లా చిన వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలను మంత్రులు నాయకులు పరామర్శించారు. ఆయన గుర్తుగా పౌరాణిక నాటకాలు ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లినేని రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ బొమ్మిరెడ్డి శేషిరెడ్డి, బాపట్ల పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు ఆలూరి శ్రీనివాసరావు, నాయకులు ఒరుగంటి కోటిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సమ్మెబోయిన గురుయాదవ్, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు నాయకులుకార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొని రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు అనేసి ఘనంగా నివాళులర్పించారు.

## సోషల్ మీడియా కార్యకర్తలకు వైసిపి అండగా వుంటుంది



**అద్దంకి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

అద్దంకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి 2029లో మళ్ళీ వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంత రావు ,పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధా కృష్ణ మూర్తి ,కొరిశపాడు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ పాలపర్తి శ్రీధర్(చిట్టి) , అద్దంకి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి ,బల్లికురవ మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ దేవినేని కృష్ణ బాబు , వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# రోటరీ కార్యాలయానికి కుర్చీల బహుకరణ



**అద్దంకి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ సీనియర్ రొటీరియన్ కాకర్ల వెంకటేశ్వర్లు స్థానిక రోటరీ క్లబ్ ఆఫీస్ వినియోగార్థం 10 కుర్చీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా కాకర్ల వెంకటేశ్వర్లుని రోటరీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, నరసింహారావు, అద్దంకి లేవీ ప్రసాద్, చప్పిడి వీరయ్య, పువ్వాడ రామకోటేశ్వరరావు, సంకా సుబ్రమణ్యం(బాబు), పొడపాటి కృష్ణారావు, పసుపులేటి ఆంజనేయులు అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రామదాసు క్రమశిక్షణ కలిగిన మానవతావాది

### - మిత్ర బృందంచే ఘన సత్కారం వేదపండితులచే అశ్వీరచనాలు

### - చిన్ని సేవా సదన్‌లో మిత్రబృందంచే రామదాసుకు ఆత్మీయ సత్కారం







**అద్దంకి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

వైద్యఆరోగ్యశాఖలో 41 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన మోటుపల్లి రామదాసుకు ఆదివారం ఆయన మిత్రబృందంచే ఘనంగా సత్కరించారు. చిన్ని సేవా సదన్‌లో జరిగిన రామదాసు ఆత్మీయ సత్కార కార్యక్రమానికి మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, గూడా శ్రీనివాసరెడ్డి, మురళి, ధర్మవరపు శ్రావణ్‌కుమార్, సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, గూడ శ్రీనివాసరెడ్డి, ధర్మవరపు శ్రావణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆత్మీయ సత్కారానికి రామదాసు మిత్ర బృందం, బంధువులు, ఆత్మీయులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు రామదాసు నిబద్ధత కలిగిన మానవతావాదిని, ఆయన ఏ కార్యక్రమాన్ని తలపెట్టినా, దానిని విజయవంతం చేసే వరకు కృషిచేస్తారని, ప్రశంసించారు. ఉద్యోగ బాధ్యతల నిర్వాహణలో ఆశాఖలో ఆయన పనితీరు పలువురికి ఆదర్శమన్నారు. అదే విధంగా ఆయనలో వున్న కళల పట్ల వున్న అభిమానానికి అద్దంకి పట్టణంలో ఘంటసాల విగ్రహ ఏర్పాటు కార్యక్రమమే నిదర్శమన్నారు. స్వర్గీయ బాలసుబ్రమణ్యం, విగ్రహాన్ని కూడ అద్దంకిలో ఏర్పాటు చేసేందుకు, రామదాసు ప్రయత్నించాలని అందుకు తామంతా సహకరిస్తామని, మిత్ర బృందం హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా సింగరకొండ దేవస్థాన వేదపండితులు, అవధాని ఆధ్వర్యంలో రామదాసు దంపతులకు అశ్వీరచనాలను అందజేశారు. అనంతరం మిత్ర బృందం వారి దంపతులకు నూతన ధోవతులను బహుకరించి, దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ధర్మవరపు శ్రావణ్‌కుమార్, గూడ శ్రీనివాసరెడ్డి, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, మిత్రబృంద తరుపున సన్మాన పత్రాన్ని రామదాసు దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, శేషగిరి, బత్తుల అంజయ్య, సురేంద్ర, హనుమయ్య, వెంకటరెడ్డి, పేరయ్య, పంతంగి సీతారామాంజనేయులు, శ్రీనివాసరావు, రామారావు మాస్టార్, కనమర్లపూడి శ్రీనివాసరావు, వెంకయ్య, ఆలకుంట శ్రీనివాసరావు, రాఘవ, సాంబశివరావు మాస్టర్, పిసిహెచ్ కోటయ్య, నాగసూరి శ్రీనివాసరావు, సుబ్బారావు, బన్ను, కిషోర్, చామర్తి శ్రీనివాసరావు, సుద్దపల్లి శ్రీనివాసరావు, రామదాసు సోదరులు మోటుపల్లి శివరామకృష్ణ ప్రసాద్ దంపతులు, పార్కల్ ప్రసాద్, నర్రావుల కొండలు, నరిశెట్టి సుబ్బయ్య, మొహిద్దీన్, శ్రీనివాసరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా అమ్మవార్లకు చీరె సారెతో సాగిన ఆధ్యాత్మిక పాదయాత్ర



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

బాలత్రిపురసుందరి అమ్మవారి ఆలయంలోని త్రిపురాంతకేశ్వరస్వామికి ఆషాఢమాసం సందర్భంగా యర్రగొండపాలెంకు చెందిన వందలాదిమంది మహిళలు సారె అందజేశారు. ఆదివారం పట్టణంలోని రామాలయం వీధి అమ్మవారి ఆలయం వద్ద నుండి బ్రహ్మంగారి గుడి వీధిలోని, అర్చీ బజారు చెందిన మహిళలు సారెను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా మార్కాపురం రోడ్డు బాలికల వసతి గృహం వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి గుడి వరకు ఆధ్యాత్మికంగా పాదయాత్రను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక పాదయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల వెంట సాగింది. మహిళ భక్తులు విరివిగా పాల్గొన్న ఊరేగింపు అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక పాదయాత్రగా మారి వైభవంగా సాగింది. ఈ ఊరేగింపుకు అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చారు. త్రిపురాంతకేశ్వర ఆలయం కమిటీ సభ్యులు సుబ్బారావు, మహిళ భక్తుల వెంట నడిచారు. ఈ ఆధ్యాత్మికంగా సాగిన సారె పాదయాత్ర సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్కడి నుండి త్రిపురాంతకం మండలం త్రిపురాంతకేశ్వర ఆలయానికి తరలి వెళ్ళి త్రిపురాంతకేశ్వర ఆలయానికి తరలి వెళ్ళి త్రిపురా సుందరిదేవి అమ్మవారికి ఆషాఢ సారె, చీరె సమర్పించారు. అంతకు ముందు మహిళ భక్తులు పట్టణంలో అమ్మవారి విగ్రహాన్ని ఎత్తుకొని మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర, గాజులు, పండ్లు, స్వీట్లు పట్టుకుని ఊరేగింపుగా తరలి సమర్పించారు.

## గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లుపెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలోఅన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణ రెడ్డి, ఆర్‌ఏ లు కాటూరి ప్రసాదు, కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

# అమ్మవారికి గులాబీల పారాయణం



**కందుకూరు పిబ్రవరి 8,ప్రభాతవార్త**

కందుకూరు పట్టణంలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో వెంచేసి ఉన్న కామాక్షితాయి అమ్మవారికి ఆదివారం లక్ష గులాబీలతో లలిత సహస్రనామపారాయణ కార్యక్రమం నిర్వహించారు. నేత్రానందంగా జరిగిన ఈ కార్యక్రమంలో గంగవరపు నాగమణి కాకర్ల రమాదేవి పర్యవేక్షణలో మన్నేపల్లి విజయలక్ష్మి, వెల్లటూరు విజయలక్ష్మి, జమ్మలమడక అనురాధ మాచవరం ప్రమీలరాణి గణపతిరాజు పద్మావతి రామచంద్రుని సుందరమ్మ ముదివర్తి హేమలత అనంతరాజు వీణా దేవి అన్నలూరు సీతారావమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం





**అద్దంకి , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవంలో నలుగురు దంపతులు పాల్గొన్నారు పాల్గొన్న దంపతులకు శేషవస్త్రములు, ప్రసాదములు అందజేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాదం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాణాధికారి మద్దినేని శ్రీనివాస్ రావు, గుంజి శ్రీనివాస్‌రావు, చైర్మన్, ధర్మకర్తల మండి సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు ప్రసాదంపై కూటమి ప్రభుత్వం దుష ప్రచారం



**అద్దంకి , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను అద్దంకి నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న విషప్రచారం అని పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూపై తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్ళించడానికి ఈ రకమైన అసత్య ప్రచారాలను తెరపైకి తెచ్చిందని విమర్శించారు. తిరుమల వంటి పుణ్యక్షేత్రాన్ని రాజకీయాల్లోకి లాగడం వల్ల కలిగే నష్టం భవిష్యత్తులో తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, ఇది సమాజానికి మంచిది కాదని హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, అటువంటి పవిత్రమైన విషయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని అన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం అంటే భక్తికి నిదర్శనం. అటువంటి ప్రసాదాన్ని వివాదాల్లోకి లాగి, భక్తుల్లో లేనిపోని అనుమానాలు రేకెత్తించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అశోక్ కుమార్ అన్నారు.

## సింగరకొండ తిరునాళ్లకు సత్రంలో ఏర్పాట్లుపై సమీక్ష



**అద్దంకి , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

సింగరకొండ వార్షిక తిరునాళ్ళ సందర్భంగా సింగరకొండలోని కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో సందిరెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్రంలో తిరునాళ్ళకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అందరూ సహకరించి, విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలిన రామసుబ్బారావు, కొమ్మినేని వెంకటరావు, శ్రీనివాసరావుతోపాటు కార్యవర్గ సభ్యులు, కమ్మ సోదరులు పాల్గొన్నారు.

# నేడు చింతలపూడి పర్యటన వివరాలు

**సంతమాగులూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని కుందుర్రు గ్రామంలో మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు తండ్రి సుబ్బారావు ఇటీవల కాలంలో మృతిచెందగా సోమవారం ఆయన దశదినకర్మ కు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ హాజరవుతారని మండల కన్వీనర్ నాగేశ్వరరావు తెలిపారు.

# 12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



**అద్దంకి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

దేశ వ్యాప్తంగా ఈనెల 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అద్దంకి మండల సి.ఐ.టి.యు. కమిటీ సమావేశం తీర్మానించింది. సుందరయ్య భవనంలో జరిగిన సమావేశానికి తిరుపతిరెడ్డి అధ్యక్షతవహించారు. లేబర్ కోడ్ బిల్లును రద్దుచేయాలని, ఈ నేపద్యంలో జరిగే సమ్మెలో కార్మిక లోకం అంతా పాల్గొన్నాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తంగిరాల వెంకటేశ్వర్లు, జి.శారద, రావులపల్లి కోటేశ్వరరావు, అదాం, సామ్యేలు, నాగేశ్వరరావు, జి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఓ పుస్తకం చదువుకొందాం పుస్తక అవిష్కకరణ

**అద్దంకి , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ప్రముఖ సాహితీవేత్త పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన ఓ పుస్తకం చదువుకొందాం" గ్రంథ పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఉదయం అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రం వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సాహితీకౌముది గౌరవాధ్యక్షులు, ప్రముఖ సాహితీవిమర్శకులు వారణాసి రఘురామశర్మ అధ్యక్షత వహించారు. గ్రంథ సమీక్షను డి.వి.యం. సత్యనారాయణ నిర్వహించారు. 105 మంది కథారచయితల కథాసంపుటాలపై రచయిత చేసిన సమీక్షలు అపారమైన శ్రమకు, సహృదయతకు, సాహిత్య నిబద్ధతకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డా.యు.దేవపాలన, గాడేపల్లి దివాకరదత్తు, ఇలపావులూరి శేషతల్పశాయి, చప్పిడి వీరయ్య, నారాయణం బాలసుబ్రహమణ్యం తదితర ప్రముఖులు పాల్గొని రచయితను అభినందించారు. సింగరకొండ దేవస్థానం చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, కె.పాపారావు, అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, వఠ్యం సీతారామశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.



